PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 57 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 26 ఫిబ్రవరి 2025

## రైతు పొలంలో నోట్ల కట్టాలు..?




## మహా శివరాత్రిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం..






- లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
- బయో ఏషియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా

# తెలంగాణ

**హైదరాబాద్,25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు వివరాలు 2లో



- ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తి
- ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..
  నేటి నుంచి రాకపోకలు

## పండుగ రోజే ఫ్లైఓవర్

# అందుబాటులోకి...

**హైదరాబాద్, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటించారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. వివరాలు 2లో

---

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని

# బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే
- హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్
- కాంగ్రెస్ అంటేనే కరువు : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం



బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు వివరాలు 2లో



## 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోటాపోటీ నేతల రాకతో ముగిసిన ప్రచారం
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**నిజామాబాద్,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ వివరాలు 2లో

# ఎన్నో ఏళ్ల కల...

# నెరవేరబోతున్న వేళ..

- మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు



**హైదరాబాద్,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభు త్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్ కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ వివరాలు 2లో

---



## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?
- చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?
- మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేదు : సీతక్క

**హైదరాబాద్, 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో వివరాలు 2లో

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

- ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**నల్లగొండ,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభు త్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపా రు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయ త్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణు లైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తు న్నాయి.. ఇండియన్ ఆర్మీ, వివరాలు 2లో

# ఫిరాయింపు ఎంఎల్‌ఎల కేసు

- మార్చి 4కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ ఫిరా యించిన ఎంఎల్ఎల వ్యవహారంపై సుప్రీంకోర్టు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన తమ పది మంది ఎంఎల్ఎలను అనర్హులుగా ప్రకటించాలంటూ బిఆర్ఎస్ పార్టీ వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి విదితమే. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా రీజనబుల్ టైం అంటే ఎంతో కచ్చితంగా చెప్పాలంటూ తెలంగాణ స్పీకర్‌ను కోరింది. ఫిరాయింపు ఎంఎల్ఎలపై చర్యల కోసం రీజనబుల్ టైం కోసం స్పీకర్ ఎదురు చేస్తున్నారని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మరోసారి సుప్రీంకోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదించింది. ఈ నేపథ్యంలో ఆ రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నిస్తూ విచారణ వాయిదా వేసింది.మార్చి 4వ తేదీన బిఆర్ఎస్ పిటిషన్లపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం మరోసారి విచారించనుంది. ఎంఎల్ఎలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా 10 వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక
బుధవారం 26 ఫిబ్రవరి 2025

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు. యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదేశంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకోవాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సతీక్క వ్యాఖ్యలు చేశారు.



## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷–టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజే ఫ్లైఓవర్ అందుబాటులోకి...

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికారులకు సూచించినట్టు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## ఫిరాయింపు ఎంఎల్ఎల కేసు

(మొదటి పేజీ తరువాయి)

మంది విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ వేశారు. అలాగే, ఎంఎల్ఎలపై అనర్హత విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరో పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లను కలిపి ద్విసభ్య ధర్మాసనం విచారిస్తోంది. ఆ పది మంది ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేసేలా తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ సుప్రీంకోర్టును అభ్యర్థిస్తోంది. ఈ క్రమంలో గత వాదనల్లో తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి విదితమే.తగిన సమయం, సరైన సమయం అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎంఎల్ఎల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహాన్ని కనబర్చింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నిబంధనల ప్రకారం పార్టీ మారిన ఎంఎల్ఎలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని గత విచారణలో అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు జోక్యం తర్వాతే స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయని బిఆర్ఎస్ అంటోంది. కాగా, పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే తామే కలుగజేసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానిస్తూ విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## రైతు పొలంలో నోట్ల కట్టాలు..?



**నల్లగొండ,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకుకు న్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదని ఆరోపించారు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండని పేర్కొన్నారు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంటాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు.

## 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలకు దూరంగా ఉంది. పట్టభద్రుల స్థానంలో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థుల మధ్య ముక్కోణపు వార్ జరుగనుంది. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున పార్టీ అగ్రనేతలు ప్రచారం చేశారు.. కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. బీజేపీ అభ్యర్థికి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం చేశారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3,55,159 మంది పట్టబద్ర ఓటర్లు, 27088 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ స్థానంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు అధికారులు. ఈనెల 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే.. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది పోటీలో ఉండగా..మొత్తం ఓటర్లు 3,41,313 మంది ఉండగా పురుషులు 2,18,060 మంది, మహిళలు 1,23,250 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో టీచర్ల స్థానంలో 15 మంది పోటీ ఉండగా మొత్తం ఓటర్లు 25,921 మంది ఉండగా పురుషులు 16,364 మంది, మహిళలు 9,557 మంది ఉన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 19 మంది పోటీలో ఉండగా.. మొత్తం ఓటర్లు 24,905 మంది ఉండగా పురుషులు 14,940 మంది, మహిళలు 9,965 మంది ఉన్నారు.



# మహా శివరాత్రిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం..

**● ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ● సహస్ర లింగార్చనతో కార్యక్రమం ప్రారంభం అవుతుంది ● ప్రతీ సంవత్సరం లాగే ఈ సారి కూడా ప్రతిభావంతులకు కాకతీయ పురస్కారం' ప్రధానం ● ఓరుగల్లు ప్రజలంతా మన సాంస్కృతిక సమ్మేళనం ఆస్వాదించడానికి తరలి రావాలి ● ఇది ఇండస్ ఫౌండేషన్ కార్యక్రమం కాదు. ఓరుగల్లు సాంస్కృతిక, కళా ఉత్సవం ● ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి**




**హనుమకొండ, ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈసారి మహాశివరాత్రిని, గతం కంటే అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఇండాస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో రేపు (ఫిబ్రవరి 26 న) నిర్వహించనున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనాన్ని సభా ప్రాంగణాన్ని ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి జైపాల్ రెడ్డి, ఎలాగందుల రాజు, కార్పొరేటర్ రవి నాయక్ లతో కలిసి ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. సభా ప్రాంగణం పరిశీలన అనంతరం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన రాకేష్ రెడ్డి రేపటి కార్యక్రమం విశేషాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. మన గత వైభవం తెలిసినప్పుడే మన భవిష్యత్ గమ్యాన్ని చేరుకోగలమని, కాబట్టి, ఓరుగల్లు గడ్డ మీద పుట్టిన ప్రతీ పౌరుడు మన ప్రాంత విశిష్ఠత, ఔన్నత్యం తెలుసుకోవాలని అన్నారు.ఆ ఆలోచనలో భాగంగానే ప్రతీ ఏడు మన ఓరుగల్లు వైభవాన్ని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కళా వైభవాన్ని చాటుతూ ఎంతో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.వివిధ రంగాల్లో ప్రతిభను కనపర్చిన, సేవలందించిన ప్రతిభావంతులకు, మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుతున్న వారికి ప్రతీ ఏడు లాగే ఈ ఏడాది కూడా కాకతీయ పురస్కారం ప్రధానం చేసి, సత్కరించుకోవడం జరుగుతుంది. ఈ సారి వేడుకలకు మాజీ మంత్రి తన్నీరు హరీర్ రావు హాజరవుతానని వెల్లడించారు. ఈ ఏడాది చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ స్వామి ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు చే ప్రవచనాలు ఉంటాయని, చిందు యక్షగాన కళాకారులు పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య, ప్రముఖ గేయ రచయిత, కవి, దేశపతి శ్రీనివాస్, అనంత శ్రీ రాం లచే తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం సందేశాలు ఉంటాయన్నారు. అలాగే జాగరణ లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, పేరణి శివతాండవం, సహస్ర లింగార్చన, సప్త హారతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అందరూ కుటుంబ సమేతంగా హాజరై సాంస్కృతిక, కళా వైభవాన్ని తిలకించాలని అన్నారు. ఓరుగల్లు ప్రజల అండతో, ఆధరణతోనే ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందని, ఇండస్ ఫౌండేషన్ మహా అంటే తమ ఇంట్లో కార్యక్రమం లాగే సాగుతుందని అంచనాతో వస్తారని, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లు అణువణువునా శివతత్వం ఉందని, ఎక్కడ తవ్వినా శివ లింగాలు, విగ్రహాలు భయపడుతాయని అన్నారు. అందుకే ఆ శివుడి అనుగ్రహం తోనే ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి నిర్వహిస్తున్న కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందని కొనియాడారు. ప్రజలంతా ఎప్పుడెప్పుడు శివరాత్రి వేడుకలు జరుగుతాయా అని ఎదురుచూస్తున్నారని, పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఒకవైపు కుంభ మేళాలో అంచనాకు మించి ప్రజలు హాజరై వియవంతం చేశారని అలాగే ఈ సారి మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కూడా దిగ్విజయంగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం నిర్వహించాలంటే చాలా కష్టం తో కూడుకున్న పని అయినప్పటికి రాకేష్ రెడ్డి సంకల్ప బలం, భగవంతుడి అనుగ్రహం తో ఇది సాధ్యం అవుతుందని అన్నారు. ఇండస్ ఫౌండేషన్ శివరాత్రి కార్యక్రమం ఇస్రో స్పెస్ టూటర్ శశాంక్ భూపతి, కోఆర్డినేటర్ లు అభిషేక్, దీపక్, సుకాంత్, డాక్టర్. కొమురన్న, యాదగిరి, కొడారి రవి, జెట్టి రాజేందర్, ప్రశాంత్, సుమన్ గౌడ్, సతీష్ రెడ్డి, మనోజ్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి

**● బిఆర్ఎస్ పార్టీ బీసీ ఎమ్మెల్సీలకు మద్దతు తెలిపాలి ● బైరి రవికృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**హనుమకొండ, ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు, పట్టబద్రులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బైరి రవి కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. హన్మకొండ ఫాతిమా నగర్ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చినప్పటి నుండి అగ్రవర్ణాలు బీసీల హక్కులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. బీసీల గురించి పోరాడుతున్నాను అని చెప్పున్నా చేపడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బిఆర్ఎస్ పార్టీ పోటీ లో ఉన్న బీసీ ఎమ్మెల్సీలకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. బీసీల ఆత్మగౌరానికి, అగ్రవర్ణ అహంకారానికి జరుగుతున్న ఎన్నికల్లో బీసీ ఉపాధ్యాయులు, పట్ట బద్రులు అగ్రవర్ణాలు ఇచ్చేటువంటి చిన్న చిన్న తైలాలకు లొంగిపోకుండా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి శాసనమండలికి పంపించాలని పిలుపునిచ్చారు. బీసీ వాదాన్ని, గలాన్ని, శాసనమండలిలో వినిపించాలంటే బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీ ఉపాధ్యాయులు, పట్టభద్రుల పైన ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజదేవి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, కురిమిళ్ల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, మేర్గు శంకర్, హేమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే ప్రజా గొంతుకను గెలిపించాలి

**● అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి ● అవినీతి అవకాశవాదులను ఓడించండి ● ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట, ఫిబ్రవరి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా సమస్యలపై సమాజం పురోగతి పై సమగ్ర అవగాహన కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు నర్సిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పోరాడే ప్రజా గొంతుకను గెలిపించుకోవాలని కోరారు. సమస్యలపై అవగాహన లేని అవినీతి అవకాశ వాద అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. స్థానిక నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్సి ఇస్తామంటె 30% సాధించ డంలో వారు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు




విద్యారంగానికి కేటా యించేటట్లు చేసిన ఘనత వారిదే అన్నారు.పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు.రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్న తులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తు న్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసనమండలిలో ప్రశ్నించే గొం తుక ఉండే అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కరెంటు కోతలతో రైతులకు కష్టాలు..

**మొగుళ్లపల్లి,ఫిబ్రవరి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో కరెంటు కోతలతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. గతంలో దాదాపు 18 గంటల కరెంటు ఇచ్చిన సమయంలో పంట పొలాలకు సాగునీరు అంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేది కాదని రైతులు చెప్తున్నారు. ఇప్పుడు మాత్రం దాదాపు పది గంటలు మాత్రమే కరెంటు ఇవ్వడంతో సరియైన సాగునీరు అందక పంటలు ఎండుతుండడంతో పాటు తరచూ కోతలు పెడుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని,రాత్రి వేళల్లో కరెంటు వస్తుందని పంట పొలాల వద్దకు రైతులకు నిరాశతో పాటు నిద్రలేకుండా కరెంటు కోసం ఎప్పుడు వస్తుందో అంటూ ఎదురుచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గతంలో మాదిరిగానే రాత్రి పది నుండి తెల్లవార్లు సాయంత్రం నాలుగు గంటల వరకు దాదాపు ఏకకాలంలో 18 గంటల కరెంటు కోతలు లేకుండా ఇవ్వాలని సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.







## మహాదేవుని ఆలయ ఉత్సవ కరపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం

**- ఎమ్మెల్యే గూడెంను ఉత్సవాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల కరపత్రికను ఆవిష్కరించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు.

## మాదిగ అమరుల కుటుంబాలకు దక్కిన అరుదైన గౌరవం

**- అమరుల కుటుంబ సభ్యుల కాళ్ళు కడిగిన మంత్రి దామోదర రాజనర్సింహ**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ ఎమ్మెల్యే, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాదిగ అమరుల కుటుంబ సభ్యుల కాళ్ళు కడిగి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు హైదారాబాద్ లోని టూరిజం ప్లాజా లో జరుగుతున్న మాదిగ అమరుల సంస్మరణ సభలో మంత్రి దామోదర రాజనర్సింహ ఈ విధంగా కాళ్ళు కడిగి అమరుల కుటుంబాలను గౌరవించారు. దళిత కులాల్లో అసమానతల వల్లే ఆందోళనలు, మనస్పర్థలు మొదల య్యాయని అయన అన్నారు. హక్కుల సాధనలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. అమరుల కుటుంబా లకు ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

## మాజీ మైనారిటీ అధక్షుడు అద్వర్యంలో గ్రీన్ టైగెర్స్ జెర్సీ పంపిణి



**పరకాల, ఫిబ్రవరి25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణానికి చెందిన మైనారిటీ యువకుల గ్రీన్ టైగెర్స్ క్రికెట్ టీం కి జెర్సీ పంపిణి చేసిన మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అలీ. ఇట్టి కార్య క్రమానికి ముఖ్యఅథిదిగా పాల్గొన్నటువంటి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి , ఇట్టి కార్యక్రమము లో పాల్గొన్న వారు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునా రాయణ ,పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగారాజు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులూ గుడెల్లి సదన్ ,ఉడుత సంపత్ ,దాసు , డాక్టర్ రోహిత్ ,వెంకటేష్ రాకేష్ లు పాల్గిన్నారు.





# సత్య లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**బయ్యారం,ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** సత్యా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర హెల్త్ క్యాంపు పీహెచ్ గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ క్యాంప్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉస్మాన్,, ఎమ్ ఎల్ హెచ్ పి పవన్ పాల్గొన్నారు.ఈ క్యాంపులో రోగులకు జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్ పరీక్షలు చేశారు, అదే విధంగా కంటి సంబంధించిన ఐ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించారు.క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కంటి సమస్యల గురించి రోగులకు వివరించి అక్కడున్న పేషంట్లకి మొండి వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ మెడికల్ క్యాంపులో ఎమ్ఎల్ఎచ్ పి దివ్య, కావేరి, ఏఎన్ ఎమ్ సుశీల,స్వర్ణలత ఆశా వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ యుపిఎస్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**బయ్యారం, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ఎంపీయూ పీఎస్ రంగాపురం పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ రామారావు,ఉపాధ్యాయులు లింగ్యా, నర్సింగారావు, రాంబాబు, మంగీలాల్ ,రమేష్, లక్ష్మీనారాయణ, కుమారి, విద్యార్థిని విద్యార్థులు టీచర్లు గా అవతరించి పిల్లలను బోధించి స్వయం పరిపాలన దినోత్సవం విజయవంతం చేశారు.

# క్రాఫ్ లోన్ ఇప్పిస్తానంటూ బ్యాంక్ ఖాతాలో డబ్బులు మాయం

**మొగుళ్లపల్లి,ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని తన బ్యాంకు ఖాతాలోని డబ్బులను తనకు తెలియకుండా. మాయం చేసినట్లు పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తి పిర్యాదు చేయగా ఘటనకు సంబంధించి మొగుళ్లపల్లి ఎస్సై బోరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మండలంలోని కొరికిశాల గ్రామానికి చెందిన నిరక్షరాస్యుడైన బోయిని రాజయ్య కు అదే గ్రామానికి చెందిన దానవేణి రాములు 2016లో బోయిని రాజయ్యకు క్రాప్ లోన్ ఇప్పిస్తానంటూ మోసపూరిత మాటలు చెప్పి మొగుళ్లపల్లి ఎస్ బి ఐ బ్యాంకుకు తీసుకువెళ్లి బోయిని రాజయ్య బ్యాంకు ఖాతా నుండి 22,వేల రూపాయలు నగదును బదిలీ చేయించుకున్నాడని బోయిని రాజయ్య మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఇతని వల్ల మోసపోయిన ఎవరైనా ఉంటే మొగులపల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయవలసిందిగా కోరుతున్నాం

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**ఖానాపురం, ఫిబ్రవరి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తగూడ : భార్యాభర్తల మధ్య గొడవ కాస్త చినికి చినికి గాలి వానల మారి క్షనికావేశంలో భర్త ప్రాణాలు పోయేలా చేసింది కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన చిన్నల మురళీకృష్ణకు 11 నెలల క్రితం వివాహం జరిగింది.భార్యాభర్తలు బతుకుదెరువు కోసం హైదరాబాద్ కు వలస వెళ్లారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో తిరిగి గ్రామానికి చేరుకొని భర్త పై ఖానాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.పిర్యాదు చైయడంతో మనస్తాపం చెందిన మురలీకృష్ణ పురుగుల మందు త్రాగడు గమనించిన బంధువులు నర్సంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.మురళీ కృష్ణ మృతితో పొగుళ్లపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పట్టభద్రులు, ప్రైవేట్ అధ్యాపక ఉపాధ్యాయుల మద్దతు ప్రసన్న హరికృష్ణకే

- ప్రైవేట్ అధ్యాపక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు, విజయ్ కుమార్ నారమళ్ళ




**పెద్దపల్లి,ఫిబ్రవరి25(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక పెద్దపెల్లి, డి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్- గురుదక్షిణ సమావేశం అవడం జరిగింది, ఇట్టి సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ మాట్లాడుతూ, ఫిబ్రవరి 27 న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నాలుగు ఉమ్మడి జిల్లాలోని, పట్టబద్రులు, ప్రైవేట్ ఆధ్యాపక ఉపాధ్యాయులు తమ మద్దతుని ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ కి ఇవ్వాలని నిర్ణయించామని, విజయ్ అన్నారు, పోటీ చేస్తున్న మిగతా అభ్యర్థులు, కేవలం పదవి, ధనార్జన కోసమే పోటీ చేస్తున్నారని, హరికృష్ణ తన ప్రొఫెసర్ పదవికి రాజనామ చేసి, పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యల కోసం పోరాడుతానని, అలాగే ప్రైవేట్ ఆధ్యాపక ఉపాధ్యాయుల, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తానని హామీ ఇవ్వడంతో, ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా విజయ్ అన్నారు,ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ప్రసన్న హరికృష్ణ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, పెద్దల సభకి పంపాలని విజయ్ కోరారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాద్ జిల్లా, ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు, పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపరింటెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందనీ, జిల్లాలో (4189) మంది బాలురు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు,అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల పట్టభద్రుల ఓట్లు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికే..

- బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే
- దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** చివరిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ డివిజన్ మారుతినగర్ లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి, పట్టభద్రులను నేరుగా కలిసి ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి వేయాలని ఓటు అభ్యర్థించడం జరిగింది, ఈ సందర్భంగా విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి గడిచిన కాలంలో నిరుద్యోగ యువత కోసం 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయాన్ని, రాష్ట్రానికి దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన అంశాన్ని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి విడుదల చేసిన నిరుద్యోగ క్యాలెండర్ ప్రకారం భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన స్పష్టమైన హామీని విశ్వసిస్తున్న అన్ని వర్గాల పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డికి తమ ఓటు వేయబోతున్నారని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నామని, నిన్న కరీంనగర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభ విజయవంతం కావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి మోసం చేసిన కేంద్రంలోని బిజెపి పార్టీని, రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించి ఉద్యోగ నియామకాలు చేపట్టకపోగా పేపర్ లీకేజీలకు కారణమై విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ పార్టీని, వారు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని విజ్ఞులైన పట్టభద్రులు నమ్మే పరిస్థితి లేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ ప్రకటించి ఒక సామాన్య పేదవాని బిడ్డ డిగ్రీ ఇంజనీరింగ్ పూర్తిచేసి నేడు సమాజంలో ఉన్నత స్థానంలో కొనసాగుతుండడం తెలంగాణ సమాజం ఎన్నటికీ మరవదని, వీటన్నిటి పై సంపూర్ణ అవగాహనతో ఉన్న తెలంగాణ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు.




# పోతిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని జోరుగా ప్రచారం...



**వీణవంక,ఫిబ్రవరి25(పీసీడబ్ల్యూ న్యూస్):** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జిల్లాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి నీ గెలిపించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం రోజున వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జోరుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల సతీష్ మాజీ సర్పంచ్ పానుగంటి మధుకర్ దుర్గం బిక్షపతి చేపూరి రాజు రాపర్తి కొండల్ రాపర్తి శ్రీనివాస్ రాపర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

- ఘనంగా శివ స్వాముల శోభాయాత్ర



**గంగాధర, ఫిబ్రవరి 25, (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో మాల ధారణ స్వాములు చేసిన శివయ్య శోభాయాత్ర మంగళవారం అంబరాన్నంటింది.వైద భూపతి, దూస ఓదెలు, నాగారపు సత్యనారాయణ గురుస్వాముల ఆధ్వర్యంలో శివుని శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది.ఆనందగిరి సుందర శాస్త అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ప్రారంభమై చౌరస్తాలోని పురవీధుల్లో స్వామి వారిని ఊరేగించారు.శివ స్వాములు శోభయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని శివ తాండవం చేస్తూ ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రం శరణు ఘోషతో మధురానగర్‌చౌరస్తా భక్తి పారవశ్యంతో మునిగి తేలింది.శివ స్వాములు విభూది దారుణతో శివతాండవం చేస్తూ శోభాయాత్ర చేస్తుంటే అఘోరాలు, నాగ సాధువులు వచ్చారేమో అన్న అనుభూతి కలిగింది.మహిళలు, భక్తులు స్వామి వారికి మంగళహారతులతో స్వాగతం పలుకుతూ శివయ్యకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

# ఇంటర్ నేషనల్ వీల్ చైర్ క్రికెట్‌కి ఎంపికైన మహబూబాద్ జిల్లా వాసి



**మహబూబాబాద్, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం చిలుక్కోయలపాడు కి చెందిన బండ్ల రాము ప్రస్తుతం ఒడిశా లోని మార్చి 2 వ తేదీ నుండి 6తేదీ వరకు జరగబోతున్న నేషనల్ వీల్ చైర్ క్రికెట్ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 6 సంవత్సరాలు నుండి 12 రాష్ట్ర స్థాయి 2 ఇంటర్ నేషనల్ వీల్ చైర్ క్రికెట్ ఆడి ఉన్న నాకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి గానీ ఏ ఇతర సంస్థల నుండి గానీ ఆర్థికంగా ఏటువంటి సహాయం లభించలేదు ప్రభుత్వం నుంచి గానీ ఇతరుల సంస్థల నుండి గానీ ఆర్థికంగా సహాయం అందితే నేను ఇంకా ఉన్నత శిఖరాలను అందుకుంటననీ నాకు ప్రాక్టీస్ చేయడానికి ఆడటానికి దూరప్రాంతాలకు వెళ్ళడానికి చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కేవలం నేను పెన్షన్ తో మా ఇంటిని పోసించుకుంటూ నాకు ఎంతో ఇష్టమైన ఆటను ఆడటానికి కష్టంతో దూరప్రాంతాలకు వెళ్ళడానికి రాష్ట్రం కోసం దేశం కోసం ఆడటానికి వెళ్తున్నాను పరిస్తితి గ్రహించి నన్ను ఆర్థికంగా ఆదుకుంటారని ప్రాధేయ పడుతున్నాను. అంగవైకల్యం ఉన్న నాకు నేషనల్ వీల్ చైర్ క్రికెట్ ఆడే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు.

# తెలంగాణ జిఎస్ ఆనంద్... కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. ఈరోజు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిసిసి జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరడం జరిగింది, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. కరీంనగర్ తెలంగాణ చౌక్ వ్యవస్థాపకులు. తెలంగాణ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జి ఎస్ ఆనంద్ తో పాటు నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ బషీర్ . సిహెచ్ లక్ష్మీరాజం, కే.కుమార్ ఏ మల్లేశం డాక్టర్ రహీం లు కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ కార్యక్రమంలో.. సుడా చైర్మన్. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్. ఆకార భాస్కర్ రెడ్డి. వైద్యుల అంజన ప్రసాద్. ఎండి తాజ్ నాత శ్రీనివాస్ వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి

● టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్

● సిఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులతో విన్నపం



**మంథని, ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో టియూఎఫ్ ఫోరం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తలపెట్టిన పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా నాయకులు తాడిచెర్ల పోస్టుఫీస్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడాతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫించన్ ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కెటాయించాలని ఉచిత బస్సు, ట్రైన్ పాసులివ్వాలన్నారు. గత ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మానిఫేస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకుని హామీలను వెంటనే నెరవేర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, నాయకులు కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య, జునగరి పద్మ, ముద్దుల విజయ, కుర్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డికి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు

● డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యు న్యూస్):** నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుక విద్యావేత్త ఆల్ ఫోర్స్ అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డిని పట్టుబద్రుల ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి అన్నారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వము సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి గత 11 సంవత్సరాల నుండి నిరుద్యోగులను ఉద్యోగ ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వము స్థానిక పరిశ్రమలు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయకుండా బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ నిరుద్యోగులను ఉద్యోగాలు కల్పించకుండా యువతకు నిరాశకు గురిచేసిన మోడీ ప్రభుత్వాన్ని స్థానిక పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలిలో యువత పక్షాన ప్రశ్నించే గొంతుక నరేందర్ రెడ్డిని శాసనమండలిలో పంపాలని ఆయన యువతను కోరారు. రాష్ట్రం నుండి బిజెపి8 గురు ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. యువతకు కేంద్ర ప్రభుత్వము ఓటు బ్యాంకింగ్ నే ఉపయోగించి వదిలేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని తగిన గుణపాఠం చెప్పాలంటే పట్టుభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో రోజురోజుకు మతోన్మాదం పెరుగుతుంది కానీ విద్య అందని ద్రాక్షల దేశవ్యాప్తంగా నిరుపేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం విద్యకు దూరం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి లక్పతి నాయక్ ఏ భాస్కర్ గిరిజన సంఘం నగర కార్యదర్శి జి రవీందర్ నాయక్ నాయకులు శివ సింహాద్రి రాజేష్ రమేష్ రాజేందర్ సురేష్ పాల్గొన్నారు.

# శ్రీమడలేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా రజితోత్సవ వేడుకలు ప్రారంభం



**జగిత్యాల,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ మడే లేశ్వర స్వామి ఆలయ రజితోత్సవ(25) వార్షికోత్సవ వేడుకలు 25 వ తేదీ మంగళవారం ప్రారంభం కానున్నాయి. మంగళవారం ఉదయం మూలవిరాట్ కు అభిషేకము, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, అంకురార్పణ, రక్షాబంధనము, దీక్ష స్వీకారము జరిగింది.భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసారు. వైదిక క్రతువులు సభాపతి తిగుళ్ల విషు శర్మ, రాధాకృష్ణ శర్మ,కేదార్ శర్మ లు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్య లో పాల్గొన్నారు. ఆశీర్వచనం చేశారు.

# మోడల్ కళాశాలలో ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశం..

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పెర్క సునీత, వైస్ ప్రిన్సిపాల్ కాసుల రవి కూమార్





**ఖానాపురం, ఫిబ్రవరి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు పార్టీ సందర్భంగా ప్రిన్సిపాల్ పెర్కా సునీత మాట్లాడుతు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరిన ప్రిన్సిపాల్ పెర్కా సునీత మరియు ఉపాధ్యాయ బృందం,వరంగల్ జిల్లా బుధరావుపేటలోని ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఎంతో ఘనంగా జరిగింది. రెండవ సంవత్సరం పూర్తి చేసుకుంటున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పెర్క సునీత మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని కోరారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ అందించాలని ఆమె అభిలాషించారు. ఉపాధ్యాయులు వారి సందేశాలను అందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. వీడ్కోలు సమావేశంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయి. సమావేశం విద్యార్థులు ఉపాధ్యాయులను ఎంతో ఘనంగా సన్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కాసుల రవికుమార్ , ఉపాధ్యాయులు మల్లికార్జున్ రావు రాజేందర్ రాజేంద్రప్రసాద్, శ్రీధర్, రాజ్ కుమార్, సయేరా, పద్మావతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

● ఇచ్చిన మాట ప్రకారం 56 వేల ఉద్యోగాలు ఇచ్చాం ● ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ● పెట్టుబడులకు స్వర్గధామంగా తెలంగాణ.. ● ప్రైవేట్ రంగంలో మరింత పెరగనున్న ఉపాధి అవకాశాలు ● మరొకసారి అండగా ఉండండి

● ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

● ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్,నీలం మధు ముదిరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అవుల రాజి రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మీడియా సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డితో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ పీసీ విష్ణునాథ్ మరియు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగలను భర్తీ చేశారని కొనియాడారు. దానికి తోడు తన నాయకత్వ పటిమతో తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ హాయంలో వచ్చిన రూ. రెండు లక్షల కోట్ల పెట్టుబడులతో వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దోరుకుతాయన్నారు. యువత కోసం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా నిలబడాలని కోరారు. ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా గుండు పిన్నుపై శివయ్య నందీశ్వరుడు

**జగిత్యాల,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, గిన్నెస్ వరల్డ్ రికార్డు కళాకారుడు డా.గుర్రం దయాకర్ గుండు పిన్నుపై శివయ్య నందీశ్వరుని విగ్రహాలను రూపొందించారు. ఈ శివయ్య నందీశ్వరుని తయారు చేయుటకు 12 గంటల సమయం పట్టింది దయాకర్ తెలిపారు.



# అమ్మ దుర్గమ్మ తల్లి అందరినీ చల్లంగా చూడమ్మా

- దుర్గమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొర్రూరు ప్రతినిధి,ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని రాయపర్తి మండలంలోని గణేష్ కుంటా తండాలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి పండుగ లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.వరంగల్ జిల్లా, రాయపర్తి మండలంలోని,గణేష్ కుంటా తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.భక్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది, కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుంది. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కొత్త విధానంతో డెస్క్ లిఫ్టర్ పరిశోధనలు చేసి జపాన్ సరకుకు ఎంపికైన విద్యార్థిని

- దేశం నుండి నలుగురు ఎంపికైతే అందులో ఒకరు సంగారెడ్డి విద్యార్థి కావడం గర్వంగా ఉంది: అభినందించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త విధానంతో పరిశోధనలు జరిపి డెస్క్ లిఫ్టర్ ప్రాజెక్టు తయారు చేయడంతో స్రవంతి జపాన్ సకురకు ఎంపికైంది. అందోల్ నియోజకవర్గంలోని కన్సాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్రవంతిని కలెక్టర్ వల్లూరు క్రాంతి అభినందించారు.మన దేశం తరఫున తెలంగాణా నుండి నలుగురు ఎంపిక కాగా సంగారెడ్డి జిల్లా నుంచి ఎంపికైన జడ్పీహెచ్ఎస్ కుచెందిన కన్సాన్ పల్లి విద్యార్థిని ఆశం స్రవంతిని, గైడ్ టీచర్ సిద్దేశ్ లను కలెక్టర్ వల్లూరు క్రాంతి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. స్రవంతి చేస్తున్న డెస్క్ లిఫ్టర్ ప్రాజెక్టు విషయాలను అడిగి తెలుసుకున్నారు. జపాన్ వెళ్లి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, శిక్షణ కలెక్టర్ మనోజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, డీసీఈబీ సెక్రటరీ లింభాజీ, జిల్లా సైన్స్ అధికారి పి.సిద్ధారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి కి ప్రత్యేక బస్సులు నడపబడును

- ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు కొనసాగనున్న బస్సులు
- వెల్లడించిన తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి







**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** హరిహర శంభో శంకర అంటూ పాలకుర్తి సోమేశ్వర దేవాలయానికి వేల మంది భక్తులు దర్శనానికి తరలి వెళ్తూ ఉంటారు. మన నియోజకవర్గంలోని శివాలయాలలో సోమేశ్వర దేవాలయం పాలకుర్తి ఎంతో ప్రసిద్ధిగాంచినది. క్రింది నుండి కొండపైన ఉన్న శివుని దర్శనార్థం వెళ్లే వారికి ఓం నమశ్శివాయ అంటూ 165 మెట్లు ఎక్కితే శివుని దర్శనం అవుతుంది. అక్కడనుండి మరో అరవై మెట్లు ఎక్కితే అఖండ జ్యోతి దర్శనం చేసుకోవచ్చు. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు పాలకుర్తి శివయ్యను దర్శనం చేసుకునేందుకు వెళ్లే వారి సౌకర్యార్థం తొర్రూరు బస్టాండ్ నుండి పాలకుర్తికి ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు ఐదు ప్రత్యేక బస్సులను 30 ట్రిప్పులతో నడిచే విధంగా బస్ డిపో మేనేజర్ పద్మావతి భక్తుల కోసం ప్రత్యేకంగా బస్టాండ్ లో కౌంటర్ ను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండ వేడి తగలకుండా బస్టాండ్ పక్కనే టెంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పాలకుర్తి దేవస్థానం వెళ్లే భక్తులు టి జి ఎస్ ఆర్ టి సి బస్సులను ఉపయోగించుకొని క్షేమంగా వెళ్లి రావాలని కోరుతున్నారు.

# చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవికి ఘనంగా సన్మానం



**చిట్యాల, ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్లో నారీ న్యాయ సమ్మేళనం కార్యక్రమానికి విచ్చేసిన ఏఐసిసి అధ్యక్షురాలు అలికాలాంబ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి కమలాక్షి గారలు ముఖ్య అతిథులుగా విచ్చేసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోపల మహిళా సభ్యత్వ అధిక సంఖ్యలో చేయించి రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచినందుకుగాను ఆల్కలంబ శ్రీదేవి గారిని ఘనంగా సత్కరించారు ఈ సన్మానాన్ని పురస్కరించుకొని మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు కష్టపడుతూ పార్టీ కొరకు పని చేసినటువంటి వారికి అరుదైన అవకాశం తప్పని సరిగా లభిస్తుందని అన్నారు ఈ సన్మానానికి సహకరించిన టువంటి గౌరవనీయులు పెద్దలు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు గారికి మరియు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి గండ్ర సత్యానారాయణ రావు గారికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు.

# ఎస్ఎస్వి డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**జగిత్యాల,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలవార్షికోత్సవ వేడుకలు రెడ్డి ఫంక్షన్ హాల్ లో సుడోదన్-2025 పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణ మరియు ఎన్ ఎస్ వి విద్యార్థి సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, ఎన్ఎస్వి విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ గారు, ఎన్ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ పల్లెర్ల నరేష్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు పల్లెటూరు వాతావరణం కళ్ళకు అద్దినట్టుగా చూపిస్తూ చేసిన జానపద గేయాలు మరియు మన సాంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా ముందస్తు శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శివుని వేషాధారణ , హనుమాన్ వేషధారణలతో చేసిన నృత్యాలు అందరిని హృదయాలను ఆకట్టు కొన్నాయి. దేశభక్తిని చాటే వివిధ నృత్యాలు అందరిని అలరించాయి ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే డిగ్రీ తర్వాత చేరబోయే కోర్సుల గురించి ముందు నుంచే ఒక ప్రణాళిక ఏర్పరచుకొని పట్టుదలతో చదవాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులని వెనుకడుగు వేయకుండా ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తూ ప్రతి అంశంలో ముందుండేలా తయారు కావాలని అలాగే క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న ఎన్ఎస్ఈ డిగ్రీ కళాశాలలో మీరు చదువుతున్నందుకు అందరూ గర్వపడాలని రాబోయే రోజుల్లో మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీ పెద్ద నరేష్ , కళాశాల డైరెక్టర్ పల్లెల నరేష్ గారు ఎన్ఎస్వి కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ గోపు మునీందర్ రెడ్డి గారు ఎన్ఎస్వి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే మల్లికార్జున్ గారు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతర కు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిల్లా ఎస్పీ వెంట రూరల్ సీఐ కృష్ణ రెడ్డి, సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు ఉన్నారు.

# క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం

- ఓవరాల్ ఛాంపియన్‌గా రాజేంద్రనగర్ జట్టు పొలాస క్రిడల ముగింపులో ముఖ్య అతిథి జాన్సీ రాణి





**జగిత్యాల,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పొలాస వ్యవసాయ కళాశాల విశ్వ విద్యాలయ పరిధిలోని బోధనేతర సిబ్బంది కోసం నిర్వహించిన మూడు రోజుల క్రీడలు సక్సెస్ గా ముగిసాయని డీన్ అఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జాన్సీ రాణి అన్నారు. మంగళవారం పొలాస వ్యవసాయ కళాశాల లో నిర్వహించిన బోధనేతర సిబ్బంది క్రిడల ముగింపు కార్యక్రమానికి జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయ డీన్ అఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జాన్సీ రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాన్సీ రాణి మాట్లాడుతూ ఉద్యోగ పరంగా బోధన, బోధనేతర సిబ్బంది ఒకటేనన్నారు. ఉద్యోగుల కోసం నిర్వహించిన ఈ పోటీలలో వయసుకు సంభందం లేకుండా ప్రతిభ వెలికి చూస్తుందన్నారు. అలాగే ఈ పోటీలతో సిబ్బంది లో ఉత్సాహన్ని నింపుతాయని, ఆరోగ్యకరమైన జీవన శైలికి దోహదపడుతుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సాహంగా సాగిన ఈ ఆటల పోటిలో ఎందరిలో దాగివున్న ప్రతిభ వెలికి చూసిందని అన్నారు. ఈ పోటీల నిర్వహణ కోసం సకల సదుపాయాలను కల్పించిన పొలాస వ్యవసాయ ఉద్యోగులు అభినందనీయులని కొనియాడారు. తదుపరి గెలుపొందిన క్రీడాకారులకు పతకాలను, ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం సహాయ పరిశోదన సంచాలకులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ సురేష్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సంఘం నాయకులు శ్రీనివాస్ యాదవ్, జయరామ్, డాక్టర్ మహేష్ తోపాటు విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

# గల్ఫ్‌లో పెంచిన ఇండియన్ పాస్‌పోర్ట్ ఫీజును తగ్గించాలి

- పేద గల్ఫ్ కార్మికులపై నాలుగు రెట్ల ఫీజుల భారం



**జగిత్యాల,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కొత్త అవుట్‌సోర్సింగ్ విధానంతో గల్ఫ్ దేశాలలో పాస్ పోర్ట్, కాన్సులర్ సేవలను ప్రైవేటీకరించి నాలుగు రెట్ల ఫీజులు పెంచడం పట్ల ప్రవాసి కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పెంచిన పాస్ పోర్ట్, కాన్సులర్ సేవల ఫీజులను వెంటనే తగ్గించాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కు సోమవారం మెయిల్ ద్వారా, 'ఎక్స్' వేదిక ద్వారా విజ్ఞప్తి చేశారు. విదేశీ మారక ద్రవ్యాన్ని పొందే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. ప్రవాస భారతీయులు 2024లో 129 బిలియన్ యుఎస్ డాలర్ల (11 లక్షల 22 వేల కోట్ల రూపాయల) విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని భారత్ కు పంపారు. ఇది భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 3.4 శాతం. ఇందులో సగానికి పైగా సొమ్ము యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమాన్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాల నుంచే వచ్చింది. ప్రవాసి కార్మికులు దేశానికి ఆర్థిక జవాన్లుగా నిలుస్తున్నారు. గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని భారత ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఏటా 26.6 బిలియన్ యూఎస్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న బంగ్లాదేశ్ ప్రపంచంలో ఆరవ స్థానంలో ఉన్నది. విదేశాల నుంచి ఫారెక్స్ పంపిస్తున్న తమ ప్రవాసీలకు బంగ్లాదేశ్ ప్రభుత్వం 2.5 శాతం ప్రోత్సాహకం ఇస్తున్నది. మనకంటే చాలా చిన్న దేశం బాంగ్లాదేశ్ తమ ప్రవాసులకు ప్రోత్సాహకాలు ఇస్తుంటే భారత్ మాత్రం ఎన్నారైలను పీడిస్తున్నదని భీంరెడ్డి అన్నారు. ఇప్పటికే తక్కువ వేతనాలు, జీతం దొంగతనం (వేజ్ థెఫ్ట్), రుణ బానిసత్వం, బలవంతపు శ్రమ, పెరుగుతున్న జీవన వ్యయంతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు పాస్ పోర్ట్, కాన్సులర్ సేవల ఫీజుల పెంపు మరింత అన్యాయం చేస్తుంది. ప్రవాసి కార్మికులు తమ ఆరోగ్యాన్ని, యవ్వనాన్ని, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసినందుకు వారికి భారత ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని మంద భీంరెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవాసి కార్మికులకు సహాయం చేయడానికి బదులుగా, వారిని ప్రైవేట్ ఔట్ సోర్సింగ్ కంపెనీలకు ఆదాయ వనరులుగా మారుస్తున్నారని ఆయన విమర్శించారు. గల్ఫ్ దేశాలలో ఇండియన్ పాస్ పోర్ట్, కాన్సులర్ సేవల ఫీజు పెంపు ఈ విధంగా ఉన్నది. సౌదీ అరేబియా లో 200-300 రియాళ్లు (గతంలో 50-75), యూఏఈ లో 200-350 దిర్హములు (గతంలో 50-100), ఓమాన్ లో 25-35 రియాళ్లు (గతంలో 5-10), బహరేన్ లో 20-30 దీనార్లు (గతంలో 5-10), ఖతార్ లో 150-200 రియాళ్లు, కువైట్ లో 23.750 దీనార్లు వసూలు చేస్తున్నారు. గల్ఫ్ కార్మికుల జీవితాలపై ప్రభావం చూపే ఇంత ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వాలను, వలస కార్మికుల హక్కుల సంఘాలను, పౌర సమాజ సంస్థలను, వలస కార్మికులను ఎందుకు సంప్రదించలేదు. పారదర్శకత, వాటాదారుల ప్రమేయం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భీంరెడ్డి డిమాండ్ చేశారు.

# అన్నదానం(మహా అన్నదానం) కార్యక్రమానికి ఏర్పాట్ల పరిశీలన

- శివరాత్రి సందర్భంగా పాలకుర్తిలో మహా అన్నదాన కార్యక్రమం
- పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతుంది



**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యు న్యూస్):** నేడు మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం లో మహా అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగుతుంది.పాలకుర్తి పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమం సక్రమంగా, సమయానికి జరిగేలా అన్ని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.అన్నదానానికి కావలసిన అన్ని పదార్థాలు ఏర్పాట్లు విందు నిర్వహణలో సక్రమత శుభ్రత కోసం వారు ప్రత్యేక కృషి చేస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు సోమేశ్వరుని దర్శనాని కోసం రావడం జరుగుతుంది . వేలాది మంది భక్తులకు ఆహారం అందించబడే అవకాశం ఉంది.ఇది మానవతా సేవకు మంచి ఉదాహరణ గా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సేవ అలాగే సహాయం చేసేవారు ముందుండి ప్రజల సంక్షేమం కోసం తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నారు.

# పట్టభద్రులు కాంగ్రెస్‌కి ఓటు వేసి అల్వర్స్ నరేందర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలి

- మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రమ్య రాజబాబు

**కాళేశ్వరం ,ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీకి బి ఆర్ ఎస్ మద్దతు అందుకే బి ఆర్ ఎస్ అభ్యర్థి నీ పెట్టలేదు బి ఆర్ ఎస్ అభ్యర్థి నీ పెట్టకుండా బీజేపీ కి పరోక్షంగా పత్యక్షంగా మద్దతు తెలుపుతున్నటు అర్థం అవుతుంది, అధికారంలో ఉన్నన్ని రోజులు ఇద్దరి స్నేహం ఎలా ఉండేదో నిరుద్యోగులు, పట్టభద్రులు గమనించాలి నిరుద్యోగుల సమస్య తీరాలన నూతన ఉద్యోగాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 50,000వేల ఉద్యోగలు ఇచ్చి వారికీ జాయినింగ్ లెటర్స్ కూడా ఇవ్వడం జరిగింది మరికొన్ని రోజులోనే నూతన ఉద్యోగలకు భారీ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరుగుతుంది అందువల్ల పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి మద్దతుగా నిలవాలి..!!ఈ నెల 27-02-2025 రోజునా,S No :-2 పై మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించాలని అలాగే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పట్టభద్రులను కోరిన లేతకారి రమ్య రాజబాబు.



# బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్

**• కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేత రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారని, ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు 5 నుంచి 10లక్షల వరకు ఇచ్చారని చిన్నారెడ్డి బట్టబయలు చేశారు.ఈడీలు, సీబీఐలు, ఐటీలు, ఎన్నికల్ కమిషన్లు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు?మంత్రి పొంగులేటి ఇంటి పైన ఈడి రైడ్ ఐతే ఈడి ఒక నోటీస్ ఇవ్వలేదు.సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టడం లేదు?కాంగ్రెస్ మార్కు ప్రజాపాలన, రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా?రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ ఏ విధంగా సమర్థిస్తారు? ఏం సమాధానం చెబుతారు?బడే భాయ్, ఛోటే భాయ్ బంధానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి?బిజేపీ, కాంగ్రెస్ ల చీకటి ఒప్పందానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?వెంటనే కేసులు పెట్టి, విచారణ జరపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ప్రస్తుతం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మరియు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి నిన్న వనపర్తిలో ఆవేదనతో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్న విధానానికి అద్దం పడుతున్నాయి.ఇందిరమ్మ రాజ్యం.. పోలీసు రాజ్యమైందని, మా కార్యకర్తల నుంచి నాయకుల దాకా అక్రమ కేసులు, వేధింపులు సర్వసాధారణమైపోయాయని మా ఆరోపణలు వాస్తవమని కాంగ్రెస్ నాయకుడైన చిన్నారెడ్డి వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతున్నది. పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇంటి కావలి కారుల్లాగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే కేసు పెట్టుమంటే పెట్టాలె, తీసేయమంటే తీసేయాలె అనే స్థాయికి దిగజారారు. గతంలో ఎన్నడూ ఒక ఎమ్మెల్యేకు అధికారులు ఇంతగా భయపడిన దాఖలాలు లేవు. నా 46ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత దారుణంగా పోలీసులు, అధికారులు ఎన్నడూ ప్రవర్తించలేదు అని చిన్నారెడ్డి బహిరంగంగా ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కొందరు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ముందు నుంచి చెబుతున్నది నిజమేనని నాడు జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నేడు వనపర్తిలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వంలో పోలీసులు, అధికారుల తీరు ఇట్లా ఉంటే, రేవంత్ రెడ్డి నాయకత్వంలో నోట్ల రాజకీయం నగ్న తాండవం చేస్తున్నది. ఈ విషయాన్ని కూడా చిన్నారెడ్డే స్వయంగా వెల్లడించారుఎల్ ఆర్ ఎస్ బీఆర్ఎస్ హాయంలో ఎల్ ఆర్ ఎస్ చేపడితే భట్టి, ఉత్తం, సీతక్క, కోదండరాంలు పేద ప్రజల రక్తం తాగే స్కీం అన్నారు. జనాలను రెచ్చగొట్టారు. మేం అధికారంలోకి వస్తే ఉచితంగా చేస్తాం అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజులు పెంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. కోదండరాం ఉచితంగా చేస్తాం అని చెప్పారు ఇపుడు ఎందుకు మాట్లాడరు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో డబ్బులు పిండటం లేదని అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒంటి కాలి మీద లేస్తున్నారు. ఆషాడం సేల్, దిపావళి బొనాంజ, దంతేరస్ ఆఫర్ల మాదిరిగా డిస్కౌంట్లు ప్రకటిస్తున్నారు. చూడబోతే ప్రైజులు, వన్ ప్లస్ వన్ ఆఫర్లు, లక్కీ డ్రాలు కూడా ప్రకటిస్తారేమో. ప్రజలు స్టేట్స్ మెన్ కావాలనుకున్నారు. కాంగ్రెస్ వాళ్లు సేల్స్ మెన్లుగా తయారయ్యారు. ముందు అంతా ఫ్రీ ఫ్రీ ఫ్రీ అన్నారు. ఇప్పుడు 25శాతం డిస్కౌంటహో అని జేబులు ఖాళీ చేసే ప్రణాళిక వేస్తున్నారు. ఫ్రీ అని చెప్పి చారాణా డిస్కౌంట్ ప్రకటిస్తూ మోసం చేస్తున్న రేవంత్ ప్రజలు రేపు నీకు సీట్లలో 75శాతం భారీ డిస్కౌంట్ ఇస్తరు. కాంగ్రెస్ లో నువ్వు మిస్కౌంట్ ముఖ్యమంత్రిగా మిగిలిపోతావు. ప్రజలారా గతంలో మీరు ఎల్ ఆర్ ఎస్ ఫీజులు కట్టకపోతే 25శాతం డిస్కౌంట్ కు దిగారు. ఇప్పుడు కూడా మీరు కట్టకుండా వాగ్దానం ప్రకారం ఫ్రీ గా చేయాలని డిమాండ్ చేయండి. ప్రజలు ఎల్ ఆర్ ఎస్ కట్టకండి. చచ్చినట్లు ఫ్రీగా చేయాల్సి వస్తుంది. ఇటీవల ఒక దిన పత్రిక ఎడిటర్ ఇప్పుడు తెలంగాణనే ఢిల్లీ కాంగ్రెస్ ను సాదాలె అని వ్యాఖ్యానించాడు. తెలంగాణ ఢిల్లీ కాంగ్రెస్ ను సాదాలంటే గల్లీ కాంగ్రెస్ తెలంగాణ ప్రజల్ని బాదాలె. ఇదే నడుస్తున్నది. ఈ మధ్య కప్పం ఢిల్లీకి తీసుకుపోయే వైశ్రాయిని కూడా మార్చారు. భట్టి, ఉత్తం, సీతక్క, కోదండరాంలు పేద ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఎస్ ఎల్ బీ సీ ఎస్ ఎల్ బీ సీ ఘటన చాలా బాధ కల్గించింది. 8 మంది కార్మికుల గురించి వారి కుటుంబాల గురించి ఆలోచిస్తే చాలా ఆవేదన కలుగుతున్నది. ఇటువంటి దురదృష్టకర సంఘటన మీద కూడా కాంగ్రెస్ నాయకులు కుటిల రాజకీయ వ్యాఖ్యలు చేయడం మనస్తాపం కల్గించింది. ఘటన జరిగిన తర్వాత మేం చాల సమన్వయంగా వ్యవహరించాం. కానీ కాంగ్రెస్ నాయకులు వికృతమైన రాజకీయ వ్యాఖ్యానాలు చేస్తూ మేం స్పందించక జవాబివ్వక తప్పని అనివార్యతను సృష్టించారు. పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదని ఉత్తం కుమార్ రెడ్డి ఎలా అబద్దాలు చెబుతాడు. అత్యంత సంక్లిష్టమైన ఎస్ ఎల్ బీ సీ సొరంగాన్ని 11.48 కిలోమీటర్లు తవ్వినమనేది రికార్డెడ్ ట్రూత్. నాతో పాటు ఎస్ ఎల్ బీ సీ సొరంగానికి వచ్చిన ఆనాటి సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా తానా అంటే తందాన అని అబద్దాలాడుతున్నడు. అందుకనే మేం మాట్లాడవల్సి



వస్తున్నది. 2005 నుంచి 14 మధ్య కాంగ్రెస్ 3,300 కోట్లు ఖర్చు పెడితే, 2014 నుంచి 2023 మధ్య బిఆర్ఎస్ 3,900 కోట్లు ఖర్చు పెట్టింది. అసెంబ్లీలో ఆనాడు జానా రెడ్డి కోరితే ఎస్ ఎల్ బి సి పనులు ప్రారంభించేందుకు 100 కోట్లు కేసీఆర్ ఇచ్చి జానారెడ్డి మాటలు గౌరవించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 230 కిలోమీటర్లు టన్నెల్ తవ్వి పూర్తి చేసాం. ఎస్ ఎల్ వి సెట్ అన్నలతో అనేక సాంకేతిక సమస్యలు ఎదురైనా 12 కిలోమీటర్లు బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసింది. ఎస్ ఎల్ బి సి కింద రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు లో 90% శాతం పూర్తి చేసాం. మంత్రి హోదాలో ఉండి అబద్ధాలు మాట్లాడితే ప్రజల్లో విశ్వాసం నమ్మకం కోల్పోతారు. కాళేశ్వరం పిల్లర్లు కుంగితే నానా యాగి చేసారు. కాలేశ్వరం అంటే 3 బ్యారేజీలు ,15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్ లో ,21 పంప్ హౌస్,203 కిలోమీటర్ల టన్నల్, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ లు,98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్,141 టిఎంసీల నీటి సామర్థ్యం. 530 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేయడం. వీటన్ని సమాహారమే కాలేశ్వరం కాలేశ్వరంలో ఒక్క బ్యారేజీలో ఒక్క బ్లాకు పిల్లర్ కుంగితే నానా యాగి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో ఖమ్మంలో పెద్ద వాగు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది. ఇప్పటివరకు ఇలాంటి చర్యలు లేవు. పాలమూరు ప్రాజెక్టులోని వట్టెం పంప్ హౌజ్ నీట మునిగింది. ఎల్ ఎల్ బీ సీ పరిస్థితి చూస్తున్నాం. కాళేశ్వరం విషయంలో వారం రోజుల్లోనే రిపోర్టు తయారు చేసిన ఎన్డీఎస్ఏకు ఎస్ ఎల్ బీ సీ, తదితర ఘటనలు కనిపించడం లేదా? విచారణ ఎందుకు చేయడం లేదు, నివేదికలు ఎందుకు ఇవ్వడం లేదు. ఎస్ ఎల్ బి సి ఘటన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సాధారణ లీకేజీ ప్రకృతి విపత్తి అని మాట్లాడారు. మరి కాలేశ్వరం విషయంలో ఈ ప్రకృతి విపత్తి ఎక్కడికి పోయి. ఎందుకు కాలేశ్వరంలోని మెడిగడ్డ మ్యారేజ్ రిపేర్ చేపించడం లేదు. ఎన్డీఎస్ఏ ఎందుకు విచారణ చేపట్టడం లేదు బిజెపి కాంగ్రెస్ చీకటి ఒప్పందం వల్లనే మౌనంగా ఉన్నారా. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ల మధ్య కొనసాగుతున్న పరస్పర అవగాహన వల్లనే కాంగ్రెస్ తప్పిదాలు చూసిచూడనట్లు వదిలేస్తున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు నాన్ కాంగ్రెస్, నాన్ బిజేపీ అభ్యర్థులలో మెరుగైన అభ్యర్థికి ఓటేసి ఎన్నుకోవాలని పిలుపునిస్తున్నాం . నిజామాబాద్ సభలో ముఖ్యమంత్రి మాటల్లో ఓటమి భయం స్పష్టంగా బయటపడింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు గ్రాడ్యుయేట్ ఓటర్లను కించ పరిచేలా ఉన్నాయి. ఎవరైనా నాయకుడు అప్పీల్ చేస్తే మీ ఓటు మాకు చాల విలువైనది. ఈ గెలుపు మాకు కీలకమైనది. అంటారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి గెలిచినా గెలవకున్నా ఫరక్ పడదు అన్నడు. అంటే మీరు ఓటేసినా వేయకున్నా ఫరక్ పడదని చెప్పినట్లే కదా. వానాకాలం రైతు బంధు పైసలు ఖాతాల్లో పడ్డవాళ్లు కాంగ్రెస్ కు ఓటు వేయండి, పడని వాళ్లు కాంగ్రెస్ ను ఓడించండి. ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు పొందిన యాజమాన్యం, సిబ్బంది కాంగ్రెస్ కు ఓటు వేయండి, పడని వాళ్లు ఓడించండి. కల్యాణలక్ష్మి, తులం బంగారం పొందిన గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ కు ఓటు వేయండి, రాని వాళ్లు ఓడించండి. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు వచ్చి ఉంటే గ్రాడ్యుయేట్స్ కాంగ్రెస్ కు ఓటు వేయండి, రానట్లయితే ఓడించండి. బీఆర్ఎస్ హయాంలో లక్షా 60వేల ఉద్యోగాలు ఇచ్చినం. కాంగ్రెస్ ఇచ్చామని చెబుతున్న 55వేల ఉద్యోగాల్లో 5వేలు మినహా మిగతా 50వేలు బీఆర్ఎస్ హాయంలో ఇచ్చినవే. మేనిఫెస్టోలో చెప్పినట్లు వెంటనే పెండింగ్ డీఏలు, ఆరు నెలల్లో పీఆర్సీ వచ్చి ఉంటే ఉద్యోగస్థులు, టీచర్లు, కాంగ్రెస్ కు ఓటు వేయండి లేకుంటే ఓడించండి. ప్రియాంక గాంధీ హామి ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతి ఇచ్చి ఉంటే నిరుద్యోగులు కాంగ్రెస్ కు ఓటు వేయండి లేదంటే ఓడించండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపీ గ్రాడ్యుయేట్ ఓటర్లు బుద్ధి చెప్పాలి. ఆంధ్ర, బిహార్ రాష్ట్రాలకు నిధుల వర్షం కురిపించి తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన బిజేపీకి మేధావులైన గ్రాడ్యుయేట్లు, టీచర్లు బుద్ధి చెప్పాలి. దేశంలో 156 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే అందులో ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వని బిజేపీకి తెలంగాణ బిడ్డలు ఓటేస్తే అన్యాయాన్ని ఆమోదించడమే.. ఆలోచించండి. పసి పిల్లలు తాగే పాల నుంచి పాప్ కార్న్ దాకా జీఎస్టీ వేసి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగేలా చేస్తూ పేద ప్రజల మూలుగులు పీలుస్తున్న బిజేపీకి బుద్ధి చెప్పండి. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 11 ఏండ్లలో డాలర్ విలువ 64 నుంచి 88కి పెరిగింది. ఈ వైఫల్యానికి పూర్తి బాధ్యత బిజేపీది కాదా?

# ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గొప్ప మనసున్న వారు మీరు

**• రైతులకు మీరే భరోసా • రైతు వద్ద కందగడ్డను కొనుగోలు చేస్తున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**తొర్రూరు ప్రతినిధి,ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యు న్యూస్):** దేశానికి రైతే వెన్నెముక అంటారు. ప్రతి ఒక్కరు కూడా రైతు వద్ద కొనుగోలు చేస్తే ఎంతో బాగుంటుంది కానీ కొనుగోలు చేసేవారు దళారుల మాటలు మోసపోతూ వారి వద్ద కొనుగోలు చేస్తుంటారు కొందరు?. ఆరు కాలం కష్టపడి పండించిన పంటను రైతు అమ్ముకునే దశకు వస్తే గిట్టుబాటు జరగలేదని రైతును చూడగానే దళారులు కొమ్ముకై రైతుకు లాభం చేయకుండా కష్టాన్ని న మ్ముకున్న వారికి నష్టాన్ని చూపిస్తారు?. పాలకుర్తి నియోజకవర్గంలో రాయపర్తి మండలంలో వివిధ కార్యక్రమాలు ముగించుకొని, పాలకుర్తి వెళ్ళిపోతున్న సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి



మండలంలోని కొలనపల్లి గ్రామంలో ట్రాలీలో అమ్ముతున్న కందగడ్డలను చూసి, తన వాహనాన్ని ఆపి, స్వయంగా రైతుల దగ్గర కందగడ్డలను కొనుగోలు చేశారు. వారు ఈ చర్య ద్వారా రైతుల పట్ల తన అనుబంధాన్ని, ప్రేమను చూపించారు. అలాగే వారు రైతుల యోగక్షేమాలను తెలుసుకోవడం కోసం వారి ఆవశ్యకతలు, సమస్యలను పట్టుకుని స్వయంగా వారి పంటలను కొనుగోలు చేశారు.ఈ సందర్భంలో, కొలనపల్లి గ్రామంలో ఉన్న మహిళలు ఝాన్సీ రెడ్డి ని చూసి ఆప్యాయంగా పలకరించి, బాగున్నారా మేడం అని అడిగారు. వారు ఆ మహిళలతో కొద్దీ సమయం సంతోషంగా గడిపి, గ్రామస్తులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు.అంతేకాకుండా, ఝాన్సీ రెడ్డి గ్రామస్తులకు భరోసా ఇచ్చారు, ఎవరికి ఏ ఆపద వచ్చినా నియోజకవర్గంలో ఏ విషయం అయినా మమ్మల్ని సంప్రదించండి. మేము మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాం. అని చెప్పారు.ఈ సందర్భంగా ఇంచార్జ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మీ అందరిలో కలిసి ఉండటం నాకు ఎంతో ఇష్టం. పాలకుర్తి నియోజకవర్గం నా సొంత ఇల్లు. మీరు అందరూ నా తోబుట్టువులు అని సంతోషంగా వ్యాఖ్యానించారు. వారు గ్రామస్తులపై ఉన్న ప్రేమను, అనుబంధాన్ని మరింత పెంచుకున్నారు.. ఈ విధంగా గ్రామస్తులతో మెలమెలా కలిసి, వారి అవసరాలను తెలుసుకోవడానికి, వారి సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## పట్టభద్రులు నరేందర్ రెడ్డికి పట్టం కట్టాలి

**కమాన్ పూర్,ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ కమాన్ పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ నాయకులు పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, సింగిల్ విండో చైర్మన్ ఎనగంటి భాస్కర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, సయ్యద్ ఇక్బాల్, అనవేన లక్ష్మీరాజ్యం, బొజ్జ సాగర్, గెల్లు లింగయ్య, చాట్ల రాయమల్లు, నక్క శంకర్, సామ్రాట్ రాజేష్, అహ్మద్, నీల రాజయ్య, మల్యాల నరేష్, మల్యాల చిన్న తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు లల్లు, మహేష్, పంజా సాయిరాం, తాటికొండ రాజశేఖర్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కావటి మల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం



**హనుమకొండ, ఫిబ్రవరి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కావటి మల్లయ్య మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకుని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కావటి మల్లయ్య లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని కలిసిన మొహమ్మద్ రహమతుల్లా



**హనుమకొండ, ఫిబ్రవరి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని, మంగళవారం రహమతుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట కు చెందిన మహమ్మద్ రహమతుల్లా గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో TPCC ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్గా మరియు NSUI విద్యార్థి నాయకుడిగా, సోషల్ మీడియాలో జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయి వరకు కో-ఆర్డినేటర్ గా పనిచేసి ఐదు రాష్ట్రాల కర్ణాటక, ముంబై, ఒడిస్సా, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జిగా మరియు తెలం గాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా క్రియాశీలకంగా పని చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం లో రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

## రఘునాధపాలెం గ్రామ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**- సంపతి గోపి యాదవ్ గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు**

**మఠంపల్లి,ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యు న్యూస్):** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు సంపతి గోపి యాదవ్ యువ జన సంఘం అధ్యక్షులు ఈ కార్యక్రమంలో గోవిందు గురువులు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు



# హిట్-3 టీజర్ రికార్డ్.. విజయ్‌ను కొట్టేశాడు..







నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించడే కాకుండా సోషల్ మీడియాను షేక్ చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. విడుదలైన 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులు సొంతం చేసుకుంటోంది. ఈ మధ్యనే విడుదలైన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను 'హిట్ 3' బీట్ చేసింది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కింగ్‌డమ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదలైంది.ఎన్టీఆర్ చెప్పిన వాయిస్ ఓవర్‌తో మొదలైన ఈ టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న 'హిట్ 3' టీజర్ ప్రస్తుతం ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. నాని హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.

# తెలుగుతెరపై మహా శివుళ్ళు





మహాశివరాత్రి రోజున యావద్భారతంలో పంచాక్షరీ మంత్రం విశేషంగా వినిపిస్తూ ఉంటుంది. ఇక తెలుగునేలపై కొలువైన వేలాది శివాలయాల్లోనూ 'ఓం నమశ్శివాయ' అన్న జపం మిన్నంటుతుంది. శివరాత్రి పర్వదినం రాగానే శివతత్త్వం తో రూపొందిన పాత చిత్రాల ప్రదర్శన తప్పనిసరి. ఆ కాలంలో మహాశివుని పాత్రలో మెప్పించిన మహానటులను గుర్తు చేసుకుంటూ ఉంటారు సినీఫ్యాన్స్.తెలుగునాట దేవతా మూర్తుల పాత్రలు అనగానే చప్పున గుర్తుకు వచ్చే ఏకైక నటుడు నటరత్న యన్టీఆర్ (%చీ=%)అనే చెప్పాలి. శ్రీమహావిష్ణువు, శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల్లో తనకు తానే సాటి అనిపించుకున్న ఎన్టీఆర్ మహాశివునిగానూ నటించి అలరించారు. రామారావు తొలిసారి 'దక్షయజ్ఞం' (1962) చిత్రంలో శివునిగా నటించారు. అందులో పద్మాసనం వేసుకొని యన్టీఆర్ కూర్చున ఫొటో అప్పట్లో విశేషంగా అభిమానులను ఆకట్టుకుంది. అంతేకాదు, కొందరు ఆ చిత్రపటాన్ని ఫ్రేమ్ కట్టించి పూజలు కూడా చేశారు. ఈ నాటికీ యన్టీఆర్ 'దక్షయజ్ఞం'లో ధరించిన శివుని బొమ్మను క్యాలెండర్స్ గా వేస్తూనే ఉండడం విశేషం! ఈ సినిమా షూటింగ్ సమయంలో యన్టీఆర్ పెద్ద కుమారుడు రామకృష్ణ చనిపోయారని, అందుకే యన్టీఆర్ తరువాత శివుని పాత్ర వేయలేదని కొందరు కాకమ్మ కథలు చెబుతూ ఉంటారు. కానీ, ఆ తరువాత కేవీ రెడ్డి దర్శకత్వంలో 'ఉమా చండీ గౌరీ శంకరుల కథ' (1968)లోనూ శివుని పాత్ర ధరించారు యన్టీఆర్. ఆ సినిమా పరాజయం పాలవ్వడం వల్ల మరిన్ని కథలూ వినిపించారు కొందరు. కానీ, 'దక్షయజ్ఞం, ఉమాచండీగౌరీ శంకరుల కథ' చిత్రాలు రిపీట్ రన్స్ లోనూ అలరించడం విశేషం! అప్పట్లో శివరాత్రి వస్తే చాలు జాగారణ ఆటలు అంటూ సెకండ్ షోస్ అయిన తరువాత పాత చిత్రాలను తెచ్చి ప్రదర్శించేవారు. ఆ ప్రదర్శనలో 'దక్షయజ్ఞం, ఉమాచండీగౌరీ శంకరుల కథ' చిత్రాలు చాలా ఊళ్ళలో ప్రదర్శితమయ్యేవి. యన్టీఆర్ కంటే ముందు తెలుగు చిత్రసీమలో అందాలనటుడు అనిపించుకున్న సిహెచ్. నారాయణరావు 'గంగాగౌరీ సంవాదం' (1958)లో శివునిగా నటించారు.

# హెల్దీ ఇండియా కోసం, చిరు, రజనినీ నామినేట్ చేసిన మోహన్ లాల్



దేశంలో ఊబకాయంసమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఒబెసిటీ సమస్య గురించి ప్రధారి మోదీ ఆదివారం 'మన్ కీ బాత్'లో ప్రస్తావించారు. "2022లో ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇచ్చిన గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. ప్రతీ ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది చాలా ఆందోళనకర అంశం. దీన్ని అధిగమించేందుకు మనమంతా కృషి చేయాలి. అది మన బాధ్యత. తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేర తగ్గించుకోవాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలంటూ పది మంది ప్రముఖులను మోదీ నామినేట్ చేశారు. వారిలో అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ పేరు ఉండడంతో తాజాగా ఆయన స్పందించారు. తన పేరును నామినేట్ చేసినందుకు మోదీకి ధన్యవాదాలుతెలిపారు. ఈ మేరకు పోస్ట్ పెట్టారు. హెల్దీ ఇండియాను నిర్మిద్దామంటూ.. మోహన్‌లాల్ కూడా 10 మంది సినీ ప్రముఖులను నామినేట్ చేశారు."ఒబెసిటీపై పోరాట ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నందుకు ధన్యవాదాలు మోదీజీ. ఇలాంటి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని రూపొందించగలం. నూనె వినియోగాన్ని తగ్గించడం వల్ల మార్పు రావొచ్చు. ఈ మిషన్‌లో చేతులు కలిపేందుకు నేనూ 10 మందిని నామినేట్ చేస్తున్నా. కలిసికట్టుగా ఉందాం.. ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మిద్దాం" అంటూ హీరోలు చిరంజీవి రజనీకాంత్ మమ్ముట్టి దుల్కర్ సల్మాన్, ఉన్ని ముకుందన్, టొవినో థామస్, హీరోయిన్‌లు మంజు వారియర్, కల్యాణి ప్రియదర్శన్, దర్శకుడు రవి, ప్రియదర్శన్‌లను కూడా మోహన్‌లాల్ నామినేట్ చేశారు.

# అదే నిజం అయితే ఇంకా పెద్ద హిట్టే




:'సంక్రాంతికి వస్తున్నాం'చిత్రంతో ఈ సంక్రాంతికి వచ్చి అలరించారు వెంకటేశ్. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది చిత్రంతో ఈ సంక్రాంతికి వచ్చి అలరించారు వెంకటేశ్. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ ఓటీటీ హక్కులను జీ5 కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రం జీ5లో ప్రసారం కానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. థియేటర్‌లో ఈ సినిమా నిడివి కారణంగా కొన్ని కామెడీ సన్నివేశాలను అనిల్ రావిపూడి తొలగించారట. తాజాగా ఓటీటీ వెర్షన్‌లో ఆ సన్నివేశాలన్నిటినీ యాడ్ చేయాలని భావిస్తున్నారని తెలిసింది. మార్చి 1న ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం అవుతోంది.ఫ్లాష్‌బ్యాక్‌లో మీనాక్షి చౌదరి, వెంకటేశ్‌ల మధ్య కొన్ని కామెడీ సీన్స్‌ను యాడ్ చేయనున్నారు. ఈ సీన్స్ సినిమాకు మరింత బలాన్నిస్తాయని టీమ్ భావిస్తోంది. అలాగే మీనాక్షి చౌదరి చెప్తున్నారు.









# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

- కేంద్రాల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు
- విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(పీసీడబ్ల్యు న్యూస్):** భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవితా కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు. మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంగళవారం సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో, భవిత కేంద్రంలోని సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. భవితా కేంద్రాల నిర్వహణకు కావలసిన అవసరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి దివ్యంగా విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత కేంద్రాల్లో ఒకే టైం టేబుల్, సిలబస్ ను నిర్ణయించి అమలు చేస్తామని అన్నారు. భవితా కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూరుస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున భవిత కేంద్రాల్లో రెయిలింగ్ తో కూడిన ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి భవితా కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రంలో స్పీచ్ థెరపిస్టుని నియమించుకోవాలని, అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు. అన్ని భవిత కేంద్రాలకు రంగులు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన..** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని ముస్తలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలాసపతి తో కలిసి సందర్శించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏయే కారణాలవల్ల పిల్లలను పునరావాస కేంద్రానికి పంపిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.**లక్ష్యం దిశగా ముందుకు సాగాలి: ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా** కరీంనగర్ లోని మల్కాపూర్ రోడ్ లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని కంప్యూటర్ గదిని, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ సముదాయం, డైనింగ్ హాల్ పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం అడ్డురాదని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన తబలా వాయిద్యం పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్ధన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టచెక్కలు అయ్యేలా నవ్వించడానికి

'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోమవారం ఈ సినిమా టీజర్ విడుదలైంది. ఓ వేడుకకు సంబంధించి.. దర్శకులు వెంకీ అట్లూరి(1116), అనుదీప్ కేవీ(516), నిర్మాత నాగవంశీ(116) పేర్లతో కూడిన చదివింపులతో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా ఉంది. నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్ తో స్పష్టమైంది. దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పణలో హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మార్చి 29న ఈ చిత్రం విడుదల కానుంది.

